సంపుటి : 4
సంచిక : 3
జూన్ : 2004

రచన
ఇంటింటిపత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **వరాహావతారం** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ) : 27071500 (ఇ) : 27077599

*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

సంపాదకీయం..... 5

## కథలు

కథాప్రహేళిక :: వ్యతిక్రమము - ఎలక్ట్రాన్ ... 12
ముల్లు పోయి కత్తి వచ్చె - కే.వేం. విజయలక్ష్మి ... 17
ఆ(హో)ర్టిస్టు - దోరవేటి ... 31
వెంకటేశ్వర్లూ - వి.పి. పార్శెలూ - పెద్దాడ వెంకటేశ్వర్లు ... 34
జాలి - చావా శివకోటి ... 41
సత్కారం - జి. రామకృష్ణశాస్త్రి ... 46
స్ఫూర్తి - టి.కె. రమణ ... 51
కలకానిది విలువైనది జీవితం - మొదలి అరుణాచలం ... 63
వేట దాటిన లేడికూన - శ్రీలత ... 70
పల్స్ పోలియో - మల్లాది సూరిబాబు ... 84

## సీరియల్ రచనలు

సీత (ఉత్తర ఖండము) - విశ్వనాథ అచ్యుతదేవరాయలు ... 19
సైన్సు నడచిన బాట - డా॥ కవనశర్మ ... 67
ఇంత రక్తపాతం ఎందుకు? ... 74
బెంగాలీ: సమరేష్ మజుమ్‌దార్
తెలుగు : ఆర్.వి. లక్ష్మీదేవి
పసిడిమనసులు ... 90

## ప్రత్యేక రచన

హైకూ కవిత్వం - కొట్టి రామారావు ... 56

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ... 7
పజిలింగ్ పజిల్ - అవసరాల రామకృష్ణారావు ... 8
పజిలింగ్ పజిల్ 'కీ' సొల్యూషన్ ... 11
సాహితీవైద్యం - వసుంధర ... 36
చిన్ని Noteలో ఎన్నెన్నో. . . . - అవసరాల రామకృష్ణారావు ... 89
రచనా సమీక్ష ... 94

## కవితాలంకారికులు

జి.ఎస్.లక్ష్మి ... 2
తల్లాప్రగడ సత్య విజయకుమార్ ... 99

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథాప్రహేళిక ఫలితాలు**

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా



**మార్కెటింగ్**

**శాండిల్య మార్కెటింగ్**
5-4-670, నాంపల్లి స్టేషన్
రోడ్, హైదరాబాద్-500001
ఫోన్:4614641, 4602491

***సంపాదకుడు***
వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***
'హంసలేఖ'

***The Only Magazine Administered by Writers***

కాలేజీ చదువు ప్రారంభపు రోజుల్లో మొదటిసారిగా ఇంగ్లీషు నవల 'గుడ్ ఎర్త్' – పెరల్‌బక్ – చదవడం జరిగింది. ప్రారంభమే అలాంటి నవలతో కావడం ఇప్పటికీ ఆశ్చర్యం! ఆ తర్వాత ఎరల్ స్టేన్లీ గార్డ్‌నర్, అగాథా క్రిస్టీ, ఆర్కే నారాయణ్ – ఆ వరవడి అలా సాగుతూ వస్తోంది. ఆర్కే నవలలు చదవడం, మాల్గుడిలో మమేకం కావడం ఒక మధురానుభూతి.

1967లో వచ్చిన వారి "ఫైనాన్షియల్ ఎక్స్‌పర్ట్" నవలను "ప్రయోజకుడు" పేరిట ఎమ్. శేషాచలం అండ్ కంపెనీ వారు ప్రచురించారు. వాళ్ళ పుస్తకాలు నెలనెలా కొనే అలవాటులో భాగంగా ఇదీ కొని చదవడం జరిగింది. అప్పటికే ఆంగ్లంలో చదివి వున్నా తెలుగులో ఏకబిగిని చదివించింది. అందుక్కారణం దాని స్వేచ్ఛానువాదం, అచ్చ తెలుగు నవలలా భాసిల్లడం. సరళమైన తెలుగుసేత చేసింది శ్రీ మల్లాది సూరిబాబుగారు. అప్పటికే కథా రచయితగా ప్రసిద్ధులు. ఈ అనువాదంతో వారంటే అప్పటికే ఉన్న అభిమానం రెట్టింపు అయింది. ఆ రోజుల్లో ఆయన కథలు పాఠకులకు అందించే అవకాశం భవిష్యత్తులో వస్తుందని తెలియదు. ఆ అవకాశం దొరకడం అదృష్టం.

'రచన' అక్టోబర్, 2003 సంచికలో శ్రీ మల్లాది సూరిబాబుగారి కథ "ఇదం జగత్" "కథాపీఠం" పురస్కారం అందుకున్నది. ఆ సందర్భంగా వారి గురించి చాలా విపులమైన పరిచయం ఆ సంచికలోని 71వ పేజీలో ఇవ్వడం జరిగింది.

తీవ్ర అస్వస్థత కారణంగా శ్రీ మల్లాది సూరిబాబుగారు 13–05–2004న హైదరాబాద్‌లో పరమపదించారు. తెలుగు కథాలోకానికి మరొక మంచి రచయిత దూరమయ్యారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసుకుంటూ....



**ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**

# పాత 'రచన'లు పొందే విధానం

**చాలా** కాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | సంచికలు | | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 15. | మార్చి '00 నుండి డిసెంబర్ '00 | 8 | రు. 150/- | US $ 48 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |
| 18. | జనవరి '03 - డిసెంబర్ '03 | 12 | రు. 240/- | US $ 54 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.


## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**12 సంచికలకు :: రు. 216 మాత్రమే!**
**(రు. 24 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 408 మాత్రమే!**
**(రు. 72 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 612 మాత్రమే!**
**(రు. 108 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 816 మాత్రమే!**
**(రు. 144 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!**
**(రు. 500 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
12 సంచికలకు
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
60 సంచికలకు
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :* US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.


## చందా కూపను

**(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)**

పేరు :.................................................................................
పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ...........................................................
......................................................................................................
...............................................................................................
ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs.................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **40/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**55/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

139


1-9-286/3,
విద్యానగర్,
హైదరాబాద్ - 500 044


Your e-mail ID : ...............................................................




**బహుమతి పొందిన తానా కథలు**

మనకు లేనిది ఫ్యాషన్. బడుగు జీవితాల కథలకు అమెరికా వారు పెద్దపీట వేయడం సాహిత్యానికి ఎల్లలు లేవని నిరూపిస్తోంది.

*యండమూరి వీరేంద్రనాథ్, హైద్రాబాద్*

తారణ నామ సంవత్సర ఉగాది ప్రత్యేక సంచికలో తానా - 2003 కథల పోటీలో బహుమతి పొందిన కథలు అన్నీ ఆణిముత్యాలు. ప్రతి కథలో న్యాయ నిర్ణేతల విశ్లేషణ ఎంత సముచితంగా ఉందో చెప్పలేను. మంచి కథల ప్రచురణలో రచనకు సాటి 'రచన' అన్నది అక్షర సత్యం. మంచి కథలకు ఆదరణ ఉంటుందనటానికి 'రచన'లోని కథలు చదివితేనే అర్థమవుతుంది.

*ఎన్. విజయలక్ష్మి, ఒంగోలు*

చిన్న రిక్వెస్ట్. పజిలింగ్ పజిల్ 'కీ' సొల్యూషన్‌లో అక్షరాలు చాలా చిన్నవిగా ఉన్నాయి. దాంతో మాకు సరైన సమాధానం ఏమిటో తెలుసుకోవడం కష్టంగా ఉంటోంది. ఈ చిన్న కోరికను మన్నిస్తారని ఆశిస్తున్నాను.

ఈ మధ్య మూడు ప్రశ్నలు - ఒకే సమాధానం ఇవ్వటం లేదు. చాలా నిరుత్సాహకరంగా ఉంది. మిగతావి అన్నీ చాలా బాగుంటున్నాయి.

విజయగారి 'చేదుపాట' వాస్తవికతకు విరుద్ధంగా ఉంది. ఆఫీసరు భార్య స్వీపరుగా పనిచేయటం ఒకటి, రెండవది ఎంత దారిద్ర్యం అనుభవిస్తున్నా అంత నీచానికి దిగజారిపోయే ఆడది ఉండదనుకుంటాను. క్షమించాలి. ఆ కథ ఆద్యంతాలు వాస్తవానికి దూరంగా ఉంది. ముఖ్యంగా 'రచన' దృష్టిలో పెట్టుకొని నేను రాయగల్గుతున్నాను.

*కె.వి. సుభద్ర, విశాఖపట్నం*

*(పజిలింగ్ పజిల్ 'కీ' సొల్యూషన్ గురించి మీతోబాటుగా మరికొందరు పాఠకులూ ప్రస్తావించారు. ఈ నెలనుంచి మార్పు చేశాం - గమనించండి. -సం॥)*

మార్చి 'రచన'లో శ్రీమతి డి. కామేశ్వరి గారి కథ "వైరస్" ఆణిముత్యం లాంటిది. నేటి సామాజిక వ్యవస్థలో యీ తరం వారి మనస్తత్వాలను చక్కగా విశ్లేషించి కళ్ళ ముందుంచారు. నా కోడి, కుంపటి చాలు, నా కెవ్వరూ అవసరం లేదు. నాకు మిగతా వారితో ప్రమేయం లేదు. బంధుత్వాలు, ఆత్మీయత అనురాగాలు, ఎండమావులవుతున్న ఈ రోజుల్లో యువత ఆలోచనలను, అహంభావాన్ని, చక్కని భాషతో, తీర్చిదిద్దారు. ఈ కథ చదివి ఈతరం ఒక్కసారి వారి నడతను తమకు తాము వెనుదిరిగి చూసుకుంటే ఎంతో బాగుంటుంది. ఇంత మంచి కథను అందించిన శ్రీమతి కామేశ్వరిగారికి అభినందనలు - ఒక చక్కని కథ చదివానన్న భావన నా మనసులో మెదులుతూ వుంటుంది ఇప్పటికీ -

*పెన్మత్స హరిశ్చంద్రరాజు, హైద్రాబాదు*

తానా రజతోత్సవ సంచికకు, నా కార్టూన్లు పంపి, వాటికిగాను పారితోషికం, కాంప్లిమెంటరీ కాపీ నిచ్చి నన్ను ఎంతగానో ప్రోత్సహించినందుకు, హృదయపూర్వకమైన ధన్యవాదములు తెలియజేసుకుంటున్నాను. నిరుత్సాహంతో ఉండే మాలాంటి చిన్న కార్టూనిస్టులకు మీవంటి పెద్దల ప్రోత్సాహం, ఆశీస్సులే నూతన ఉత్సాహం కలుగజేస్తుంటుంది. మీ ఆశీస్సులను కోరుతూ...

*జి. శ్రీనివాస్, గొల్ల మామిడాడ,*
*తూ.గో.జిల్లా*

మీరు పంపించిన "సుజనరంజని" అందినది. ప్రవాసాంధ్రుల ప్రముఖుల పరిచయాలతో చాలా బాగున్నది పత్రిక. శ్రమ తీసుకుని పంపించినందుకు చాలా చాలా థాంక్స్.

ఫిబ్రవరి '04 'రచన' పత్రిక అందినది. 'ఆఘాత హృదయుడు' కథ ఎంతో కలచివేసింది మనస్సును. అలాగే "గూటిలో చిలక" కూడా! పిల్లల జీవితాల పట్ల నిర్దాక్షిణ్యంగా నిర్ణయాలు తీసుకునే పెద్దలు, వాళ్ళ జీవితాలలో ఒడిదుడుకులు ఆసరా అందించరెందురో అర్థం కాదు. అట్లాంటి టాలెంట్ గల పిల్లల జీవితాలు అర్థాంతరంగా ముగిసిపోవడమో లేక అణగారిపోవడమో జరుగుతోంది.

పొత్తూరి విజయలక్ష్మిగారి కథ చదువుతున్నంతసేపూ ఆహ్లాదపరిచింది. గుమ్మడి పండు పోయేదారి ఎరుగదుగానీ ఆవగింజ పోయేదారి అట్టే పట్టి చూడును అన్నట్లు, ఇల్లాంటి స్టవ్‌లు, స్క్రూలు, బల్లలు గురించి ఆడిట్ ఆరా తీస్తుంది.

*అరుణ నిష్ఠల, కలకత్తా*

తిన్నదరక్క పేద రైతులు చేసుకునే ఆత్మహత్యలూ, నిస్సహాయులపై పోలీసులు జరిపే అఘాయిత్యాలూ, తానా సమీక్షకులకు కృతకంగా కనిపించడం వింతేమీ కాదు.

వందల కథల్లో తానా సమీక్షకులను మెప్పించి వారి విలువైన బహుమతులను గెల్చుకొనే అవకాశం లేక తొలి వడపోతలోనే జారిపోయిన కథా రచయితలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. తరచి చూడగా .... తానా సమీక్షక బృందం వారికి కావలసిన రీతిలో వారే కథలు రాసుకొని, వారే బహుమతులు ప్రకటించుకోక తప్పని పరిస్థితులు వచ్చేలా అగుపిస్తున్నది.

*గాంధారపు ప్రేమానందం, విశాఖపట్నం*

శ్రీరామకృష్ణారావుగారూ - నా పేరు గిరిజా శంకర్, వయస్సు 62. చిన్నప్పట్నించీ మీ అభిమానుల్లో వకణ్ణి. మీ గళ్ళ నుడికట్టులో అన్ని తప్పులా - ఉదాహరణకి, ఈ సంచిక (138) పేజీ జతపరుస్తున్నాను - (?) మార్కు పెట్టినవి చూడండి. ఇదే రకంగా పలు సంచికల్లో .....

*కల్లు చవిగొని రాస్తివా*
*కళ్ళు కనబడక రాస్తివా, కలగంటివా*
*గళ్ళ నుడికట్టు కిన్ని తప్పులు*
*వళ్ళు మరచి రాస్తివ, "అపస్వరాల రామా?"*

*గిరిజా శంకర్, టెమ్‌పిల్,*
*టెక్సాస్, అమెరికా*

మే నెల 'రచన'లో డా. పుచ్ఛాశాస్త్రిగారు రాసిన 'భ్రమ' చదవడం ఒక వింతైన అనుభవం. ఒకసారి చదివితే అర్థం అయీ, అయినట్లు వుండి మళ్ళీ మళ్ళీ చదివినప్పుడు ఒళ్ళు గగుర్పొడిచే ఓ అనుభూతి.... క్రమంగా విషయం అర్థమై ఒక రకమైన 'మిస్టిక్' అవగాహనని కలిగించే ఈ కథ, అద్భుతమైన 'మ్యాజిక్ రియలిజం' శైలిలో వ్రాయబడి వుంది. చదివితే మునిపల్లె రాజుగారు,

మరియు గారినయా మార్క్వెజ్ వ్రాసిన మ్యాజిక్ రియలిజం కథలు గుర్తుకు వచ్చాయి. కథతోబాటు అంతర్లీనంగా వర్ణితమైన వాతావరణం, అనంతమైన కాలంలో, శూన్యంలో ప్రయాణిస్తూ మళ్ళీ కలుసుకున్న అనుభూతీ - ఇవన్నీ శిల్పరీత్యా ఒక విచిత్రమైన రీతిలో వర్ణించబడ్డాయి.

యోగిశ్రీ, మిలియనీరు పిచ్చి, ప్రొఫెసరు నాగు, ప్రకృతిని మధించి వింతలూ, విచిత్రాలు తయారు చేస్తున్న పురుములూ, మెరుపులూ, పిట్యూటరీ ట్యూమర్, పగబట్టిన నాగుబామూ, ఫ్లోరిడా రాష్ట్రంలో సిల్వర్ వాలీ నగరంలోని రాట్లర్ హాలు నుంచి పల్లెటూరిలోని కొంగలు నిండిన జువ్వి చెట్టు నీడ దాకా నడిపిన ఈ కథ మూడు నాలుగు పేజీల్లో ఇంత థ్రిల్లింగ్‌గా రాసిన శాస్త్రిగారికి అభినందనలు తెలియజేయండి.

*డా. చిత్తర్వు మధు, హైదరాబాద్*

మార్చి '04 సంచికతో నా చందా ముగిసింది. ఈ రోజే డ్రాఫ్ట్ తీసి మీకు పంపిద్దామని రెడీ అయ్యాను. ఇంతలో ఏప్రిల్ '04 సంచిక ఇంటికి చేరింది. గడువు ముగిసినా పత్రిక పంపారు. కృతజ్ఞుణ్ణి.

'రచన' ఆవిర్భవించినప్పట్నించి క్రమం తప్పకుండా చదువుతున్న అభిమాన పాఠకుల్లో నేనొకణ్ణి. ఇంకా ఇలా పదికాలాల పాటు చదవాలని ఉంది. మా మాష్టారు అవసరాలవారు తికమకపెట్టున్నారు.

పోటీ కార్టూన్లు బావున్నాయి. ఇంకా సంచిక పూర్తిగా చదవలేదు.

*తా.జగన్, బరంపురం*

ఈనెల "కథాపీఠం" పురస్కారం అందుకున్న "'కల'వరం" కథ చాలా బాగుంది. రచయిత డి. సూర్యనారాయణశాస్త్రి గారికి హృదయపూర్వక అభినందనలు.

శ్రీ వసుంధరగారి 'శ్రీరాముని దయ చేతను...' సీరియల్ ముగింపు బావుంది. ఓ విలక్షణమైన నవలను చదివిన అనుభూతి పొందాము. పద్యాలను కథాగమనానికి అనువుగా అన్వయించుకొంటూ పాత్రల మానసిక సంఘర్షణలను విశ్లేషించిన తీరు బావుంది. సజీవ జీవన విన్యాసాలను నవలగా మలచినట్లుగా భావించాము.

వసుంధరగారి మంచి ప్రయత్నం ప్రశంసనీయమైనది. నవ్యమైన పంథాలో నవల నడిచింది.

వసుంధరగారికి నా హృదయపూర్వక అభినందనలు.

*వి.వి. సుబ్బరాజు, కాకినాడ*

*(ఈ నవల పుస్తక రూపంలో విడుదల అయింది. వెల. రు. 100/-, అన్ని ప్రముఖ పుస్తకాల షాపులలో లభ్యం. - సం.)*

సాహిత్య విలువలను ప్రోత్సహించే నిలబెట్టే ప్రయత్నం చేసే పత్రిక 'రచన' అన్నది నిర్వివాదాంశం. మరొక్కసారి అభినందనలు.

నా మట్టుకు నాకు 'పజిలింగ్ పజిల్' అంటే ప్రత్యేక అభిమానం. పత్రిక రాగానే త్రిప్పేది 8వ పేజీ. ఆ అభిమానంతోనే మీకు ఈ శీర్షిక గురించి రాస్తున్నాను.

పత్రికలో అన్ని విలువలూ నిలిచివున్నా, పెరుగుతున్నా, ఈ శీర్షిక విలువ మాత్రం దిగజారిపోతోంది. ముఖ్యంగా కొన్ని నెలలుగా ఈ పతనం కొట్టొచ్చినట్టు కనపడుతోంది. ఒకప్పటి సాహిత్యపు విలువా, మెదడుకి మేతా ఏ మాత్రం లేదిప్పుడు. మరీ మొక్కుబడికి ప్రచురిస్తున్నట్టుగా వుంది.

'మే, 2004' సంచిక చూశాక మరీ బాధ వేసి రాస్తున్నాను. తెలుగు క్రాస్ వర్డ్‌కి ఎల్.కె.జి. స్థాయి కూడా లేదా అన్పించింది. భా.జ.పా. జాతీయ అధ్యక్షుడు (వెంకయ్య నాయుడు) ఒక ఆధారమా? అందులోనూ ఈ ఎలక్షన్ టైమ్‌లో. (3.అ.) 'సిగార్' అంటే చుట్ట అన్న జవాబు (38 అ), కొండెక్కి రావే, గోగుపూలు (తే వే) (40.అ) (నా దె ళ్ళ) భాస్కరరావు కూడా మన మాజీ ముఖ్యమంత్రే (4. ని) (తం తే) బూర్ల గంపలో పడ్డట్టు - (35 ని) వంటి ఆధారాల ద్వారా 'నిర్వాహకులు' 'రచన' పాఠకుడి స్థాయిని ఎంత బాగా అంచనా వేశారో. అంతేకాదు - 'ఈ లక్ష్మి, నారసింహుడి సెకండ్ సెటప్' (32.ని) అన్నది ఎంత భావ్యంగా వుందో, కించపరచేదిగా వుందో చెప్పనక్కరలేదనుకుంటాను.

ప్రచురణకు ముందు, స్థాయినీ, శైలినీ సంపాదకులు పరిశీలిస్తున్నారా లేదా అన్న అనుమానం కూడా కలుగుతోంది.

తగిన శ్రద్ధ తీసుకుని, పూర్వ వైభవాన్ని తెస్తారని ఆశిస్తాను. పూర్వ నిర్వాహకులు, ముఖ్యంగా 'ఎలనాగ'వంటివారి నిర్వహణ ఎంతో ఆలోచనాశక్తిని ప్రేరేపించేది.

*భావరాజు శ్రీనివాసరావు, హైదరాబాద్*

---

**139**




ముగింపు తేదీ : 10-07-2004

కూర్పరి : **జి.సి. జీవి** (చెన్నయ్)

1. ప్రేమ రాహిత్యంలో స్త్రీ.....?
2. ఊహాగానాలు చేసింది......?
3. వెనకటితరం రచయితకి వారసురాలనిపించుకుంది. ఎవరామె?

**పై మూడు ప్రశ్నలకి కలిపి ఒకే సమాధానం రాసి పంపండి. కూపను జతచేయడం మరువకండి!!!**

---

**మీ ఊళ్ళో 'రచన' దొరకడం లేదా? తరణోపాయం? చందాదారులుగా చేరడమే!**



కొత్త సీరియల్ ప్రారంభం

# ఇంత రక్తపాతం ఎందుకు?

బెంగాలీ : సమరేశ మజుమదార
తెలుగు : ఆర్.వి.లక్ష్మీదేవి

కైలాశ్ శహర్‌లో కాలేజీ వుంది కాని దానికి అగర్తాలాలో మహారాజా స్థాపించిన కాలేజీకి ఉన్నంత పెద్ద పేరు లేదు. స్కూలు ఫైనలు పరీక్షలో మంచి మార్కులతో పాసవడం వల్ల, అగర్తలా వెళ్ళి చదువుతానని అజయ్ మొండిపట్టు పట్టేడు. కాలేజీ, హాస్టలు ఖర్చులు భరించే స్తోమత వాళ్ళ నాన్న హేమేన్‌దేవ్ బర్మకి వున్నా, కొడుకు కళ్ళ ఎదుటే వుండాలని అతడి తాపత్రయం. కాని వాళ్ళ మామయ్య వల్లే చిక్కు వచ్చింది. మామయ్య, మేనల్లుడు ఎక్కడ చదువుకుంటానంటే అక్కడ చదివించమని, తన సలహా తెలియజేసేడు. అతడి నిర్ణయాన్ని ఉల్లంఘించే శక్తి ఒక్క హేమేన్‌కే కాదు త్రిపురాలో చాలామంది ఆదివాసీలకి లేదు.

అయితే, ఒక్క విషయం హేమేన్‌దేవ్ బర్మకి ఖచ్చితంగా తెలుసు. తన కొడుకు అజయ్ మాత్రం మేనమామ అడుగు జాడల్లో వెళ్ళలేదు. అజయ్ మేనమామని ఆఖరుసారి చూడ్డం, తనకి ఎనిమిదేళ్ళ వయస్సున్నప్పుడు. అప్పటి నుంచి అజయ్ మామయ్య స్వతంత్ర త్రిపురా పోరాటంలో మొదటి శ్రేణిలో వుండి, అండర్ గ్రౌండ్‌కి వెళ్ళిపోయేడు. పది, పన్నెండేళ్ళ వయసు వచ్చేటప్పటికి చాలామంది ఆదివాసీ పిల్లలకి స్వతంత్ర త్రిపురా'జ్వరం' పట్టుకుంటున్నాది. చదువు సంధ్యలు పట్టించుకోడం లేదు. ఇళ్ళు వదిలేసి పోతున్నారు. వాళ్ళకి జబ్బులు



వచ్చి మృత్యువు రావడం లేదు. వాళ్ళు బి.ఎస్.ఎఫ్ లేక పారా మిలిటరీ వాళ్ళ తుపాకీ గుళ్ళకి బలి అయిపోతున్నారు. వాళ్ళ అదృష్టం బాగుంది. బ్రతికివుంటే, విప్లవ సైన్యంలో చేరి, ఎ.కె. ఫార్టీసెవెన్ తుపాకులు ఎత్తి పట్టుకుంటున్నారు. కాని అజయ్ అటువంటి ఉద్రేకానికి లోనుకాలేదు. బుద్ధిగా చదువుకున్నాడు. తండ్రి హేమేన్‌దేవ్ బర్మ ఎప్పుడూ కుర్రవాడికి మంచి సలహాలు చెవిని వేస్తూ వుండేవాడు. అదేకాక, కుర్రాడు స్కూల్లో ఎవరి వలలోనూ పడకుండా జాగ్రత్త పడ్డాడు.

అగర్తలాలో కాలేజీకి చాలా మంచి పేరుంది. హాస్టలు సదుపాయం కూడా బాగుంది. మధ్యాహ్నం అజయ్‌ని దర్వాను అతనికి కేటాయించిన గదికి తీసుకువెళ్ళేడు. అప్పటికి ఇంకా అతడి రూముమేటు రాలేదు. దానికి ముందు సూపరిండెంటు హాస్టలు నియమాలన్నీ విశదంగా చెప్పేడు. నియమాలని ఉల్లంఘించితే తప్ప ఎవ్వరినీ హాస్టలు నుంచి తొలగించరు అని చెప్పేడు. పెద్దవాళ్ళతో మాటకి మాట జవాబివ్వ కుండా, వినయంగా వుంటే, ఏ విధమైన ఇబ్బందీ వుండదు అని చెప్పేడు. చిన్నప్పటి నుంచి ఇటువంటి నీతులు వింటూ వుండడం చేత, అజయ్‌కి అక్కడ ఆ విధంగా నడుచుకోడానికి ఏ కష్టమూ

*(మిగతాభాగం పత్రికలో ధారావాహికంగా చదవండి)*

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | **అమెరికా బేతాళుడి కథలు** | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 2. | **రసికరాజ తగువారము కామా?** | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 3. | **తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి!** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 4. | **చెట్టు క్రింద చినుకులు** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 5. | **గవర్నమెంటాలిటీ కథలు** | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 6. | **మేడ్ ఇన్ అమెరికా** | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 7. | **కథామహల్ - 2000** | 25 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 8. | **నేనూ-చీకటి** (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 9. | **కాశీభట్ల వేణుగోపాల్ కథలు** | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 10. | **కథామహల్ - 2001** | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 11. | **బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు** | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 12. | **కథామహల్ - 2002** | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 13. | **నాటక దర్పణం** | డా॥ డి.యస్.యన్. మూర్తి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 14. | **'రచన' కార్టూన్లు** | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 15. | **డా॥ చిత్తర్వు మధు కథలు** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 16. | **దిగంతం** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | **మంచుపూవు** *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 18. | **ఎన్నారై కథలు** | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 19. | **చీకటిలో చందమామ** *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 20. | **జనారణ్యం** *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 21. | **చిరునవ్వు వెల ఎంత?** *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 22. | **గణిత విశారద** *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 23. | **హంసగీతం** *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 24. | **శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల** | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 45-00 | రు. 35-00 |
| 25. | **ఈతరం స్త్రీ** *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 26. | **కథావాహిని - 2003** | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 27. | **ఆత్మధృతి** | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 28. | **వెలుగు వాకిట్లోకి....** | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 29. | **తపన** *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 30. | **మధుమేహంపై విజయపథం** | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 31. | **బంగారు రోజులు** *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 32. | **నివేదన** *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్, తెలుగు: డా. తుర్లపాటి రాజేశ్వరి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 33. | **ఇరాక్ డైరీ** | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 34. | **శ్రీరాముని దయచేతను..** *(నవల)* | వసుంధర | ... | రు. 100-00 | రు. 80-00 |
| 35. | **కథావాహిని - 2004** | 34 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |

*A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI*

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిష్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్

1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044